www.jananinadam.com
RNI NO:TGTEL/25/A0870
Follow:

# జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

బుధవారం 01-07- 2026
సంపుటి: 2 సంచిక: 66
ఆసిఫాబాద్ Asifabad
హైదరాబాద్ Hyderabad
ఎడిటర్ : జాధవ్ రోహిదాష్
Editor: JADAV ROHIDAS
పేజీలు : 04
వెల: రూ.2.00
Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , www.jananinadam.com

## ఫీజు రియంబర్స్ మెంట్ పై విద్యార్థులకు ఊరట

### హైకోర్టులో విచారణ జూలై 6కు వాయిదా



**హైదరాబాద్, జూన్ 30:** ఫీజు రీయింబర్స్మెంట్కు సంబంధించిన పిటిషన్లపై విచారణను తెలంగాణ హైకోర్టు వచ్చే జులై 6వ తేదీకి వాయిదా వేసింది. ఈ కేసులో గత విచారణ సందర్భంగా జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులు అప్పటివరకు కొనసాగుతాయని



## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన సంజయ్ జాజు

**హైదరాబాద్, జూన్ 30:** రాష్ట్ర ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా సంజయ్ జాజు, మంగళవారం డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా విధులు నిర్వహించిన కే. రామకృష్ణా రావు, ఈ రోజు పదవీ విరమణ చేయడంతో, ఆయన స్థానంలో 1992 బ్యాచ్కు చెందిన ఐఏఎస్ అధికారి సంజయ్ జాజును రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ప్రభుత్వం జూన్ 26న ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల మేరకు సంజయ్ జాజు నూతన సీఎస్గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, వివిధ శాఖల విభాగాధిపతులు, సచివాలయ అధికారులు, సిబ్బంది సంజయ్ జాజుతో పాటు కే. రామకృష్ణా రావును పుష్పగుచ్ఛాలతో అభినందించారు.



## యాదాద్రి భూములపై సీఎం రేవంత్ సమీక్ష

**హైదరాబాద్ 30:** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం పరిధిలో వివిధ మఠాలకు భూముల కేటాయించడానికి సంబంధించి స్పష్టమైన విధానం రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రధానంగా భూ యాజమాన్యపు హక్కులు దేవస్థానంకే ఉండాలని చెప్పారుయాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి సంబంధించి ముఖ్యమంత్రి ఎంసీఆర్ హెచ్ఆర్డీ బోధి పెవిలియన్లో ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. ఆలయం పరిధిలో భూముల కేటాయింపు విషయంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అనుసరిస్తున్న విధానాన్ని అధ్యయనం చేయాలని స్పష్టం చేశారు.

2వ పేజీలో...



## ముఖ్యమంత్రి ని కలిసిన సంజయ్ జాజు

**హైదరాబాద్30:** ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ని తెలంగాణ నూతన ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సంజయ్ జాజు ఎంసీఆర్ హెచ్ఆర్డీలోని బోధి పెవిలియన్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రస్తుత ప్రధాన కార్యదర్శి, సలహదారు, సీఎం ఎక్స్-అఫిషియో స్పెషల్ చీఫ్ సెక్రెటరీగా నియమితులైన కె. రామకృష్ణా రావు కూడా ఉన్నారు.



## మీ పాపం నిరంతరం శాపంగా వెంటాడుతుంది కేటీఆర్

**హైదరాబాద్ 30:** రైతుబంధు/రైతు భరోసా నిధులు, కాంగ్రెస్ ప్రభుత్వ ఎగవేతలపైన బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. 30 నెలల కాంగ్రెస్ ముదనష్టపు పాలనలో.. దాదాపు 30 వేల కోట్ల రైతుభరోసా ఎగ్గొట్టడమే కాకుండా మళ్లీ సభల పేరిట నాటకాలు ఆడటానికి ఏమాత్రం సిగ్గనిపిస్తలేదా అని నిలదీసారు. గత రెండున్నరేళ్లలో ఎగ్గొట్టిందే ఎక్కువ అని 70 లక్షల మంది రైతులు శాపనార్థాలు పెడుతుంటే.. ఆశీర్వాద సభల పేరిట డ్రామాలా కేవలం ఒక్క బటన్ నొక్కి వేయాల్సిన రైతుభరోసాకు కూడా బహిరంగ సభ పెట్టే.. నీ పీఆర్ స్టంట్లు చూసి రైతులు అసహ్యించుకుంటున్నారని అన్నారు. ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా నాలుగుసార్లు రైతుభరోసా ఎగ్గొట్టిన మీ ద్రోహాన్ని రైతులు మరిచిపోతారని అనుకోవడం మీ అవివేకమే. ప్రతి ఎకరానికి ఏడాదికి 15 వేలు ఇస్తానని

2వ పేజీలో...



## వైఎస్ జగన్ను కలిసిన సింగపూర్ కాన్సులేట్ జనరల్

**విజయవాడ30:** వైసీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని సింగపూర్ కాన్సులేట్ జనరల్ (చెన్నై) ఎడ్గర్ పాంగ్తే చియాంగ్ మంగళవారం కలిసారు. సోమవారం నాడు మంత్రి లోకేష్ ను సింగపూర్ కాన్సులేట్ జనరల్ బృందం కలిసింది. మంగళవారం నాడు వైఎస్ జగన్తో భేటీ అయింది.



## అడుగడుగునా రైతులకు కాంగ్రెస్ మోసం

**పాలమూరు పరువు తీసేలా రేవంత్ వ్యవహారం**

**బోనస్ హామీలు బోగస్ గా మారాయి**

**జడ్చర్ల సభలో మాజీమంత్రి హరీష్ రావు విమర్శలుద**

**మహబూబ్నగర్, జూన్ 30:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి అడుగడుగునా రైతులను మోసం చేస్తూనే ఉందని మాజీ మంత్రి హరీష్ రావు మండి పడ్డారు. ముఖ్యమంత్రి ప్రవర్తన, ఆయన మాట్లాడే తీరు పాలమూరు జిల్లా పరువు తీసేలా ఉందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇవాళ నిర్వహిస్తున్నది ఆశీర్వాద సభ కాదని, అది ముమ్మాటికీ రైతు వంచన సభేనని మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బద్చర్లలో నిర్వహించిన ఎసీఐఆర్ అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వివిధ సమయాల్లో రేవంత్ రెడ్డి మాట్లాడిన వీడియో క్లిప్పింగులను సభలో



**మనం అభివృద్ధి చెందడమే కాదు..**
**వెనక ఉన్నవారిని ముందుకు తీసుకెళ్లాలి**
**గిరిజన వర్సిటీ తొలి స్నాతకోత్సవంలో**
**రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**

## దేశ నిర్మాణంలో యువతదే కీలక భూమిక

**విశాఖపట్నంజూన్30:** దేశ నిర్మాణంలో విద్యావంతులైన యువతదే అత్యంత కీలక భూమిక అని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పష్టం చేశారు. మంగళవారం విశాఖపట్నంలోని కేంద్రీయ గిరిజన విశ్వ విద్యాలయం మొదటి స్నాతకోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ వేడుకకు రాష్ట్రపతి ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యా ర్థులకు పట్టాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ.. 'నేను కూడా ఒక మారుమూల గ్రామం నుంచి వచ్చిన మొదటి గ్రాడ్యుయేట్ను, ఈరోజు ఇంతమంది యువతీయువకులకు పట్టాలు అందించడం నాకు ఎంతో సంతోషాన్నిస్తోందని భావోద్వేగంగా పేర్కొన్నారు. ఉన్నత శిఖరాలను అధిరోహించే క్రమంలో సమాజంలో ఇంకా వెనుకబడి ఉన్న అట్టడుగు వర్గాలను మరవకూడదని ఆమె



**జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో ఇన్సినిరేషన్**

## ప్రక్రియ ద్వారా 296.31 కిలోల గంజాయి దహనం

**గంజాయి సాగు రవాణాపై జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా**

**2 సంవత్సరాల లో - 414 కేజీల గంజాయి , 2003 గంజాయి మొక్కల దహనం**

**జిల్లా ఎస్పీ నితికా పంత్,**

2వ పేజీలో...

**జననినాదం,ఆసిఫాబాద్జిల్లా ప్రతినిధి జూలై 30:** జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన 57 కేసుల్లో నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న 296.31 కిలోల డ్రై గంజాయి, 964 గంజాయి మొక్కలను జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్డీపీఎస్ చట్టంలోని నిబంధనలను అనుసరించి, పర్యావరణ కాలుష్య నియంత్రణ ప్రమాణాలను పాటిస్తూ ఇన్సినిరేషన్ ప్రక్రియ ద్వారా దహనం చేసినట్లు జిల్లా ఎస్పీ నితికా పంత్



## వరంగల్ అభివృద్ధిపై చర్చకు సిద్ధమా

**బీజేపీ నాయకులకు మంత్రి పొన్నం సవాల్**

**సిద్దిపేట, జూన్ 30:** వరంగల్ అభివృద్ధి గురించి మాట్లాడే ముందు బీజేపీ నాయకులు ప్రజలకు నిజాలు చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ చేశారు. కొత్తగా జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన నాయకుడు కేవలం తనను తాను నిరూపించుకోవాలనే ఉద్దేశంతో వాస్తవాలు తెలియకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. వరంగల్ ఎయిర్ పోర్టును మం జూరు చేసే అధికారం కేంద్ర ప్రభుత్వానిదే. రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన భూమిని ఇప్పటికే ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే ఎయిర్పోర్టు ప్రక్రియ వేగం పుంజుకుంది. పదేళ్లు కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు పూర్తి చేయలేకపోయారో ప్రజలకు సమాధానం చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ద్వారా పట్టణాల అభివృద్ధికి మా ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు వెచ్చిస్తోంది. హనుమకొండ, కాజీపేట ప్రాంతాల్లో సుమారు రూ. 5 వేల కోట్లతో అండర్గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించాం. హైదరాబాద్ తర్వాత వరంగల్ను అభివృద్ధి



## ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పరిశీలించిన మంత్రి పొన్నం

**హుస్నాబాద్30:** హుస్నాబాద్ పట్టణంలోని 17వ వార్డులో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సార్) కార్యక్రమాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటికి నిర్వహిస్తున్న ఎన్యూమరేషన్ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించి, బీఎల్ఓలు, బీఎల్ఏలతో మాట్లాడి ప్రతి కుటుంబాన్ని తప్పనిసరిగా సందర్శించాలని సూచించారు. ఓటరు నమోదు, మార్పులు, తొలగింపులు, చిరునామా సవరణ వంటి అంశాల్లో పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదు కావడం ప్రజాస్వామ్య బలోపేతానికి ఎంతో ముఖ్యమని పేర్కొని , ప్రక్రియను నిబంధనలకు అనుగుణంగా, నిష్పక్షపాతంగా, సమయానికి పూర్తి చేయాలని సూచించారు. ఈ పరిశీలనలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల మరియు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు ,ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ తో పవన్ కళ్యాణ్ భేటీ

**తూర్పు కనుమల్లో పులుల సంరక్షణ చర్యలపై చర్చ**

**ఆంధ్రప్రదేశ్ కి రెండు ఆడ పులులు ఇస్తున్నందుకు కృతజ్ఞతలు**

2వ పేజీలో...

**మహారాష్ట్ర 30:** మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో ఇరు రాష్ట్రాల మధ్య పరస్పర ప్రయోజనాలకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. మంగళవారం ముంబైలోని మహారాష్ట్ర ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో తూర్పు కనుమల్లో పులుల సంరక్షణ, మహారాష్ట్ర నుంచి రాష్ట్రానికి రెండు ఆడ పులులు ఇచ్చే అంశాలపై ఇరువురు నేతల మధ్య ఫలవంతమైన చర్చలు సాగాయి. ఉమ్మడి ప్రయోజనాలకు సంబంధించి భవిష్యత్తులో మరింత సహకరించుకోవాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్

## మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ తో పవన్ కళ్యాణ్ భేటీ

మొదటిపేజీ తరువాయి...

మాట్లాడుతూ "ఆంధ్ర ప్రదేశ్‌లోని తూర్పు కనుమల ప్రాంతంలో ఆడ పులుల సంఖ్య గణనీయంగా తగ్గడంతో జన్యుపరమైన సమస్యలు తలెత్తాయి. ఈ క్రమంలో పులుల సంఖ్య పునరుద్ధరణకు మహారాష్ట్ర ప్రభుత్వ సహకారం తీసుకుంటున్నాం. ఆంధ్రప్రదేశ్ కు రెండు ఆడ పులులు ఇచ్చేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. వారు అందిస్తున్న సహకారానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. తూర్పు కనుమలలో పులుల సంరక్షణ చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిపోతుంది. తూర్పు కనుమల్లో ఆడ పులుల ప్రవేశంతో అంతరసంతానోత్పత్తి (ఎనిఎతీవవటతినిణ) సమస్యలను అధిగమించడంతోపాటు, జన్యు వైవిధ్యం పెరిగి, పులుల సంఖ్య దీర్ఘకాలిక స్థిరత్వానికి దోహదపడుతుంది. తద్వారా తూర్పు కనుమలలో ఆరోగ్యకరమైన, స్వయం సమృద్ధి కలిగిన పులుల ఆవాస వ్యవస్థ ఏర్పడుతుంది. శాస్త్రీయ విధానాలు, స్థిరమైన వన్యప్రాణి నిర్వహణ ఆధారంగా జీవ వైవిధ్య పరిరక్షణకు ఇరు రాష్ట్రాలు కట్టుబడి ఉన్నాయన్న అంశాన్ని ఈ సంయుక్త సంరక్షణ కార్యచరణ ప్రతిబింబిస్తోంది. ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్ర రాష్ట్రాల మధ్య ఏర్పడిన ఈ భాగస్వామ్యం తూర్పు కనుమలలో పులుల దీర్ఘకాలిక



సంరక్షణకు విశేషంగా దోహదపడుతుందని విశ్వసిస్తున్నాం. ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడంలో మాకు నిరంతరం మార్గదర్శకత్వం అందిస్తున్న కేంద్ర అటవీ, పర్యావరణ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి శ్రీ భూపేందర్ యాదవ్ గారికి కూడా ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. వన్యప్రాణి సంరక్షణ, జీవ వైవిధ్య పరిరక్షణ లక్ష్యాల సాధనలో మహారాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం, ఇతర భాగస్వామ్య సంస్థలతో కలిసి మరింత సమన్వయంతో ముందుకు వెళ్తామ"న్నారు.

## అడుగడుగునా రైతులకు కాంగ్రెస్ మోసం

మొదటిపేజీ తరువాయి...

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇవాళ నిర్వహిస్తున్నది ఆశీద్వార సభ కాదని, అది ముమ్మాటికీ రైతు వంచన సభేనని మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బద్చర్లలో నిర్వహించిన ఎసీఐఆర్ అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వివిధ సమయాల్లో రేవంత్ రెడ్డి మాట్లాడిన వీడియో క్లిప్పింగులను సభలో ప్రదర్శించిన హరీష్ రావు.. సీఎం అనుచిత వ్యాఖ్యల వల్ల ముఖ్యమంత్రి కుర్చీ విలువ కూడా పూర్తిగా తగ్గిపోయిందని ఎద్దేవా చేశారు. గత ఎన్నికల సమయంలో కేసీఆర్ ఎలాంటి ఇవ్వకపోయినా, ప్రజలకు ఏం కావాలో ముందే గుర్తించి పనులు వేసేవారని హరీష్ రావు గుర్తుచేశారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతాంగానికి అచ్చిన బోనస్ హామీ అంతా ఒక బోగస్ వ్యవహారంగా మారిపోయిందని విమర్శించారు. రాష్ట్రంలో ఎరువుల ధరలు విపరీతంగా పెరిగాయని, మార్కెట్లలో తరుగు పేరుతో నిరుపేద రైతులను దారుణంగా దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. చివరకు రైతులకుసకాలంలో యూరియా ఇవ్వడంలో కూడా ఈ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. షాపుల్లో అసలు యూరియా స్టాక్ ఉంచడం లేదు కాబట్లే, ఆ విజాన్ని రప్పివుచ్చుకోవడానికి యాప్ లంటూ కొత్త రథలు మొదలుపెట్టారని దుయ్యబట్టారు. ఇదే క్రమంలో మహబూబ్నగర్ జిల్లాకు చెందిన మంత్రి జూపల్లి కృష్ణారావు తీరుపై కూడా హరీష్ రావు చమత్కరించారు. జిల్లా మంత్రిగా ఉన్న జూపల్లి అసలు ఏం మాట్లాడుతాడో, ఎందుకు మాట్లాడుతాడో ఆయనకే వర్గం కాదంటూ ఎద్దేవా చేశారు. రైతుల సమస్యలను పట్టించుకోవడంలో జిల్లా మంత్రులు, ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యారని, కాంగ్రెస్ మార్క్ మోనపూరిత పాలనపై కైతాంగం తిరగబడే రోజులు దగ్గరపడ్డాయని హరీష్ రావు హెచ్చరించారు. జడ్చర్ల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రేవంత్ రెడ్డి ఇవాళ హైదరాబాద్ లో రైతుల ఆశీర్వాద సభ మీటింగ్ పెట్టిండు. నా దృష్టిలో రైతులను అడుగడుగునవంచించినవి కదా.. అది రైతు ఆశీర్వాద సభ కాదు.. రైతు పంచన సభ అని పెట్టుకో అని రేవంణ్ రెడ్డికి హీతవు పలికారు ఎన్నికల ముందు ఎకరానికి రూ. 16 వేలc రైతు బంధు ఇస్తామని హామీనిచ్చిర్రు.. కానీ ఇబ్బిఅదెంత రూ. 12 వేలు.. అవి కూడా ఒక వంట మొత్తానికే 6వేలు ఎగ్గొట్టిండు. ఒక వంట 3 ఎకరాలే ఇచ్చాడు. ఇంకో పంట 2 ఎకరాల వరకే ఇచ్చాడు.. వాళ్లిచ్చిన ప్రకారం లెక్క తీస్తే ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధుపై రూ.29300 కోట్లు రైతు బంధు రైతులకు బాకీ పడిందన్నారు హరీష్ రావు, జర్చర్ల సభనుంచి అడుగుతున్నా రేవంత్ రెడ్డి నువ్వు పెట్టుకున్న ఈ రైతు వంచన సభలో రూ.29300 కోట్లు ఎప్పటిలోపు ఇస్తావో తెలంగాణ రైతాంగానికి చెప్పాలని డిమాండ్ చేస్తున్నానన్నారు హక్ రావు జాకీ బిడ్డ రైతు బందు డబ్బులు ఎన్ని రోజుల్లోగా తిరిగిస్తావో చెప్పలని తెలంగాణ రైతుల పక్షాన, బీఆర్ఎస్ పార్టీ పక్షాన నేను రేవంత్ రెడ్డిని అడుగుతున్నానన్నారు.

## దేశ నిర్మాణంలో యువతదే కీలక భూమిక

మొదటిపేజీ తరువాయి...

విద్యార్థులకు హితవు పలికారు. 'మీరు జీవితంలో ముందుకు వెళ్లడమే కాదు.. ఒక్కసారి వెనక్కి తిరిగి చూస్తే అభివృద్ధి కోసం ఎదురుచూస్తున్న ఎందరో పేదలు, అట్టడుగు వర్గాల వారు కనిపిస్తారు. వారిని ప్రోత్సహించడంలో మీ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. 'వికసిత్ భారత్' లక్ష్య సాధన దిశగా యువత పాత్ర ఎంతో కీలకమని, దేశ మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం లాంటి మహానుభావుల జీవితాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని ద్రౌపది ముర్ము ఆకాంక్షించారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే. అసలైన విద్య అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం మొదటి స్నాతకోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. నాణ్యమైన విద్య సమాజంలోని ప్రతి వర్గానికి చేరాలని ఆకాంక్షించారు. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందితేనే వికసిత్ భారత్ కల సాకారం అవుతుందన్నారు.



స్వయంకృషితో రాష్ట్రపతిగా ఎదిగిన వ్యక్తి ద్రౌపది ముర్ము అని కొనియాడారు. విద్యార్థులను భవిష్యత్తు నాయకులుగా తీర్చిదిద్దుతామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా 13 మందికి రాష్ట్రపతి బంగారు పతకాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్, మంత్రి సంధ్యారాణి, ట్రైబల్ యూనివర్సిటీ ఛాన్సలర్, వీసీ పాల్గొన్నారు.

## జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో ఇన్సినిరేషన్ ప్రక్రియ ద్వారా 296.31 కిలోల గంజాయి దహనం

మొదటిపేజీ తరువాయి...

తెలిపారు. వీటి విలువ 1.70 కోట్ల రూపాయలు ఉంటుందని తెలిపారు. గత ఏడాది 53 కేసులకు సంబంధించి 117.856 కిలోల గంజాయి, 1,039 గంజాయి మొక్కలను ఇదే విధానంలో దహనం చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఎన్‌డీపీఎస్ చట్టం ప్రకారం జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసులకు సంబంధించిన గంజాయిని నిబంధనల మేరకు నిర్మూలించడం జరిగిందన్నారు. కొందరు అక్రమార్జన కోసం గంజాయి సాగు, రవాణా, విక్రయాలకు పాల్పడుతూ యువతను మత్తు పదార్థాల బారిన పడేస్తున్నారని, ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు విస్తృత స్థాయిలో తనిఖీలు, ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని తెలిపారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల సాగు, రవాణా, విక్రయం లేదా వినియోగానికి పాల్పడిన వారిపై ఎన్‌డీపీఎస్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ



హెచ్చరించారు. జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీకి జిల్లా ఎస్పీ నితికా పంత్ ఐపీఎస్ చైర్మన్‌గా వ్యవహరించగా, కమిటీ సభ్యులుగా అదనపు ఎస్పీ (అడ్మిన్) చిత్తరంజన్, ఆసిఫాబాద్ డీఎస్పీ అశోక్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డీఎస్పీ అశోక్, ఇన్‌స్పెక్టర్లు రవీందర్, బాలాజీ వరప్రసాద్, శ్రీనివాస్, వేణుగోపాల్, సబ్ ఇన్‌స్పెక్టర్లు సుధాకర్, మహేందర్, వెంకట కృష్ణ, రవికుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**జననినాదం,తిర్యాణి30:** వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎదులపాడ్ గ్రామ సర్పంచ్ మడావి పార్వతి అన్నారు. మంగళవారం మండలంలోని ఎదులపాడ్ గ్రామపంచాయతీ పరిధిలోని చిన్నగూడెంలో పారిశుద్ధ్య పనులను చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దోమల వ్యాప్తిని అరికట్టేందుకు డ్రైనేజీల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించమన్నారు. గ్రామంలో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా ప్రజలు సహకరించాలని, పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కొట్టె అశోక్, కారోబారి రామకృష్ణ, మల్టీపర్పస్ వర్కర్ రాము తదితరులు పాల్గొన్నారు.



**సర్పంచ్ మడావి పార్వతి అంబరావు వ్యాధుల నివారణకు పారిశుద్ధ్య చర్యలు**

## యాదాద్రి భూములపై సీఎం రేవంత్ సమీక్ష

మొదటిపేజీ తరువాయి...

యాదగిరిగుట్టలో హరే రామ హరే కృష్ణ (చారిటబుల్) ఫౌండేషన్ కోసం మార్కెట్ ధర ప్రకారం భూమిని కేటాయించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సూచించారు. గుట్టపైన అతిథి గృహాల నిర్మాణం కోసం ముందుకు వచ్చే వారి జాబితా రూపొందించాలని, అతిథి గృహాల నిర్మాణాల్లోనూ టీటీడీ అనుసరిస్తున్న విధానాన్ని ఇక్కడ అనుసరించాలని, దశల వారిగా అనుమతులు మంజూరు చేయాలని చెప్పారు. కుల సంఘాలకు స్థలం కేటాయింపుపైన కూడా స్పష్టమైన నిబంధనలతో కూడిన విధానం రూపొందించాలని అన్నారు. ఆలయ పరిధిలోవివిధ అభివృద్ధి పనుల కోసం భూ సేకరణ కోసం తక్షణమే నిధులు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. యాదగిరిగుట్ట ఆలయం నిర్మాణానికి సంబంధించి ఇంజనీర్ల కమిటీ ఇచ్చిన నివేదికను సమగ్రంగా అధ్యయనంచేసి వారంలో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అలాగే, పబ్లిక్ ప్రైవేటు భాగస్వామ్య విధానంలో టూరిజం సర్క్యూట్‌ను అభివృద్ధి చేయాలని చెప్పారు. ఈ



సమావేశంలో రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, రఘువీర్, , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, , ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తో పాటు దేవాదాయ, ఆర్థిక శాఖల, లక్ష్మీనరసింహ స్వామి ఆలయ అధికారులు పాల్గొన్నారు

## మీ పాపం నిరంతరం శాపంగా వెంటాడుతుందికేటీఆర్

మొదటిపేజీ తరువాయి...

గ్యారెంటీల గారడీచేసి, చివరికి ఉన్నది ఊడగొట్టే దుస్థితి తెచ్చినందుకు ముందు ముక్కునేలకు రాయాలి. అరకొరగా ఒకటి, రెండు ఎకరాలకు వేసినట్టు చేసి చేతులు దులుపుకుంటున్న మీ పాపం మిమ్మల్ని నిరంతరం శాపంలా వెంటాడటం ఖాయం. ఇప్పటికే 50 వేల కోట్లతో చేయాల్సిన రెండులక్షల రుణమాఫీని, చారాణా కూడా చేయకుండా అధికారంలోకి రాగానే అన్నదాత గొంతుకోశావు. 72 సార్లు నీ ఢిల్లీ టూర్లకు, పనికిరాని ఈ పబ్లిక్ మీటింగ్ లకు పెడుతున్న కోట్ల రూపాయల ఖర్చును ఆదాచేసి ఉంటే రైతులకు పెట్టుబడి సాయం దక్కేదని అన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా యూరియా దొరకక అల్లాడుతున్న అన్నదాతల కష్టాల నుంచి అటెన్షన్ డైవర్షన్ చేసే ఈ దిక్కుమాలిన చర్యలు ఏమాత్రం పనిచేయవని గుర్తుపెట్టుకో. కేంద్రం ఎంత కొంటే అంతే కొంటామని పంట కొనుగోళ్ల బాధ్యత నుంచి పూర్తిగా తప్పుకున్న మీ చేతకానితనాన్ని చూసి అన్నదాతలు పట్టలేని



కోపంతో రగిలిపోతున్నారు. కేసీఆర్ టంచన్ గా 11 సార్లు, 73 వేల కోట్లను నేరుగా రైతుల ఖాతాలో వేసి రాష్ట్రంలో వ్యవసాయ విప్లవానికి నాంది పలికారు. పదేళ్లు పండగలా సాగిన వ్యవసాయాన్ని దండగలా మార్చి, రైతుకు వెన్నుపోటు పొడుస్తున్న మీ దుర్మార్గాన్ని అన్నదాతలు ఎన్నటికీ క్షమించే ప్రసక్తే లేదు. తెలంగాణ రాష్ట్ర చరిత్రలో రైతు బాంధవుడిగా కేసీఆర్ నిలిచి ఉంటే.. మీరు ఎప్పటికీ రైతు ద్రోహిగానే మిగిలి ఉంటారని గుర్తుపెట్టుకోండని అన్నారు.

## వరంగల్ అభివృద్ధిపై చర్చకు సిద్ధమా

మొదటిపేజీ తరువాయి...

అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ద్వారా పట్టణాల అభివృద్ధికి మా ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు వెచ్చిస్తోంది. హనుమకొండ, కాజీపేట ప్రాంతాల్లో సుమారు రూ.5 వేల కోట్లతో అండర్గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించాం. హైదరాబాద్ తర్వాత వరంగల్ను అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దడమే మా ప్రభుత్వ లక్ష్యం. స్మార్ట్ సిటీ నిధులపై ఆరోపణలు చేసే బీజేపీ, పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉండి ఎందుకు చర్యలు తీసుకోలేదో చెప్పాలి. నిధులు వెనక్కి వెళ్లే పరిస్థితి ఎందుకు వచ్చిందో కూడా సమాధానం ఇవ్వాలన్నారు. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడుతున్న తీరు ఆశ్చర్యంగా ఉంది. కార్పొరేషన్లో మెజారిటీ లేకుండా మేయర్ అవుతామని చెప్పడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని అన్నారు. ఎరువుల సరఫరా విషయంలో కూడా బీజేపీ వాస్తవాలను వక్రీకరిస్తోంది. ఎరువులు తయారు చేసి రాష్ట్రాలకు పంపిణీ చేసేది కేంద్ర ప్రభుత్వమే. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వాటిని అందించే బాధ్యతను నిర్వర్తిస్తోంది. తెలంగాణకు రావాల్సిన నిధులు, ఎరువుల విషయంలో కేంద్రం అన్యాయం చేస్తోందన్నారు. తెలంగాణ నుంచి కేంద్రానికి వెళ్లే ప్రతి రూ. 10లో తిరిగి కేవలం రూ.3 మాత్రమే వస్తున్నాయి. మిగిలిన నిధుల గురించి కేంద్రం సమాధానం చెప్పాలి. ముఖ్యమంత్రి గారు, మంత్రులు పలుమార్లు ఢిల్లీ వెళ్లినా రాష్ట్రానికి రావాల్సిన నిధుల పై స్పందన లేదన్నారు. వరంగల్ అభివృద్ధిపై కేంద్ర మంత్రి బండి సంజయ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు ఎవరైనా బహిరంగ చర్చకు రావచ్చు. తెలంగాణకు బీజేపీ చేసిన మేలు ఏమిటో, వరంగల్ అభివృద్ధికి వారు చేసిన కృషి ఏమిటో ప్రజల ముందే చర్చిద్దాం అని మంత్రి అన్నారు.

## ఫీజు రియంబర్సె మెంట్ పై విద్యార్థులకు ఊరట

మొదటిపేజీ తరువాయి...

న్యాయస్థానం స్పష్టం చేసింది. గత విచారణలో విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ముఖ్యంగా విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేయరాదని పేర్కొంటూ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్-9లోని నాలుగు నిబంధనల అమలుపై తాత్కాలికంగా స్టే విధించింది. హైకోర్టు జారీ చేసిన ఈ మధ్యంతర ఉత్తర్వులు జులై 6వ తేదీ జరిగే తదుపరి విచారణ వరకు అమల్లో ఉంటాయని న్యాయస్థానం స్పష్టం చేసింది. దీంతో సంబంధిత విద్యాసంస్థలు, విద్యార్థులు, తల్లిదండ్రుల్లో నెలకొన్న అనిశ్చితికి తాత్కాలిక ఉపశమనం లభించినట్లైంది. ఫీజు రీయింబర్స్మెంట్ విధానానికి సంబంధించిన వివిధ అంశాలపై పిటిషనర్లు కోర్టును ఆశ్రయించిన విషయం విదితమే. ఈ క్రమంలో ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోలోని కొన్ని నిబంధనలపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో ఇరుపక్షాల వాదనలు విన్న హైకోర్టు తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేసింది. జులై 6వ తేదీ జరగనున్న తదుపరి విచారణలో ప్రభుత్వం, పిటిషనర్ల వాదనలను పరిశీలించనుంది. అనంతరం హైకోర్టు మరిన్ని ఆదేశాలు జారీ చేసే అవకాశం ఉంది. ఈ కేసు తీర్పు రాష్ట్రంలోని వేలాది మంది విద్యార్థులు, విద్యాసంస్థలపై ప్రభావం చూపే అవకాశముండటంతో ఆసక్తి నెలకొంది.

## రైతు సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం

**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్‌లో రైతులతో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**జగిత్యాల జిల్లా ప్రతినిధి , జూన్ 30:** వానాకాలం 2025--26 వ్యవసాయ సీజన్‌కు సంబంధించి రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయం నిధుల విడుదల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మంగళవారం జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని అల్లిపూర్ క్లస్టర్ రైతు వేదికలో రైతులతో కలిసి పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతుల బ్యాంకు ఖాతాల్లో రైతు భరోసా నిధులను జమ చేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో రైతులు ప్రత్యక్షంగా వీక్షించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మాట్లాడుతూరైతు సంక్షేమం రాష్ట్ర ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. రైతులు సాగు పనులను ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా ప్రారంభించేందుకు రైతు భరోసా పథకం ద్వారా పెట్టుబడి సాయాన్ని నేరుగావారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడం, రైతుల ఆదాయాన్ని పెంచడం, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రైతు అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. రైతులకు అవసరమైన పెట్టుబడి సాయం, సాగునీటి సౌకర్యం, నిరంతర విద్యుత్ సరఫరా, ఎరువులు, విత్తనాల లభ్యత వంటి అన్ని అంశాల్లో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూరైతులు నాణ్యమైన విత్తనాలు, ధ్రువీకరించిన ఎరువులు వినియోగించి శాస్త్రీయ విధానాల్లో సాగు చేపట్టాలని సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రతి గ్రామంలో రైతులకు సాంకేతిక సూచనలు అందిస్తూ అధిక దిగుబడులు సాధించేలా కృషి చేయాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూప్రభుత్వం రైతులకు అందిస్తున్న రైతు భరోసా పథకం రైతులకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ప్రభుత్వం జమ చేస్తున్న పెట్టుబడి సాయాన్ని సద్వినియోగం చేసుకొని రైతులు నాణ్యమైన విత్తనాలతో సకాలంలో సాగు ప్రారంభించాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి పంటల సాగు, ఎరువుల వినియోగం, తెగుళ్ల నివారణ, శాస్త్రీయ సాగు పద్ధతులపై అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. నకిలీ విత్తనాలు, నాసిరకం ఎరువుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని, ధ్రువీకరించిన విక్రయ కేంద్రాల నుంచే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా రైతులు ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా పథకంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్, తహసీల్దార్, వ్యవసాయ శాఖ అధికారులు, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

జననినాదం
బుధవారం 01 జులై 2026

# వ్యవసాయం అంటే పండగలా తీర్చిదిద్దుతాం...

: రైతుల నుండి 2 లక్షల 88 వేలమెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి నగదు జమ చేశాం...
: మహిళల ఆర్థిక అభివృద్ధికి చేయూత అందించాం...
: రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధిజూలై 30:** రాష్ట్రంలో వ్యవసాయం అంటే పండగలా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని శిల్పకళా వేదిక నుండి రైతు భరోసా లో భాగంగా ఏర్పాటు చేసిన రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమానికి హాజరై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్, వాకాటి శ్రీహరి, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలోని రైతు వేదికల ద్వారా జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి రైతు భరోసా నిధులను విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వంలో రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, రాష్ట్రంలో వ్యవసాయం అంటే పండుగలా నిర్వహిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న అనాలోచిత నిర్ణయాల కారణంగా రాష్ట్రంలో ఏర్పడిన పరిస్థితులను ఒక్కొక్కటిగా సరి చేసుకుంటూ వస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు ప్రతి నెల 1వ తేదీన వేతనాలు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ లో భాగంగా 25 లక్షల 35 వేల మంది రైతులకు 20 వేల 677 ఓట్ల రూపాయలు రుణమాఫీ చేయడం జరిగిందని, రైతు భరోసాలో భాగంగా సంవత్సరానికి ఎకరానికి 12 వేల రూపాయల పెట్టుబడి సాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు 27 వేల కోట్ల రూపాయల రైతు భరోసా రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని, ప్రస్తుతం 9 వేల కోట్ల రూపాయలు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, మొత్తంగా 36 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కొరకు ఖర్చు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని వ్యవసాయ రంగంలో విద్యుత్ వినియోగానికి 30 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని, 4 వేల కోట్ల రూపాయల బోనస్, 2 వేల కోట్ల రూపాయలతో పనిముట్లు, రైతు భీమా పథకం కొరకు 3 వేల 500 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. పౌర సరఫరాల సంస్థ ద్వారా రైతుల వద్ద నుండి 2 లక్షల 88 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి 80 వేల కోట్ల రూపాయలు సంబంధిత రైతుల ఖాతాలలో జమ చేశామని తెలిపారు. ఇప్పటివరకు మొత్తం 1 లక్ష 75 వేల కోట్ల రూపాయలు వ్యవసాయ రంగం కోసం ఖర్చు చేయడం జరిగిందని, సరాసరి ప్రతి నెల 6 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. నష్టాలలో ఉన్న రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను 1 వేయి కోట్ల లాభాలలోకి తీసుకురావడం జరిగిందని, సింగరేణి, విద్యుత్, ఆర్థిక, వ్యవసాయ రంగాలను అభివృద్ధి చేయడం జరిగిందని, రెవెన్యూ శాఖలో భూ భారతి ద్వారా భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహిళల సంక్షేమంలో భాగంగా మహాలక్ష్మి పథకంలో రాష్ట్రంలోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి ఇప్పటివరకు 11 వేల కోట్ల రూపాయలు ఆర్ టి సి సంస్థకు చెల్లించామని తెలిపారు. మహిళల ఆర్థిక అభివృద్ధి దిశగా సౌర విద్యుత్ ప్లాంట్ల నిర్వహణ, పెట్రోల్ బంకులు నడిపించేందుకు అవకాశం కల్పించడం జరిగిందని, హైదరాబాద్ లోని ఐ.టి. సంస్థల మధ్య 1 వేయి కోట్ల రూపాయల భూమిని ఇందిరా మహిళ భవన్ కు కేటాయించి స్వయం సహాయక సంఘాల ద్వారా 150 షాపులు ఏర్పాటు చేసి నిర్వహణకు అవకాశం కల్పించడం జరిగిందని, రాష్ట్రంలో దాదాపు 8 వేల స్వయం సహాయక సంఘాల సభ్యులతో ఒకేసారి సమావేశం నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా కేంద్రాలలో ఇందిరా మహిళా శక్తి భవనాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా గ్రూప్ 1 నిర్వహించి 562 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందించడం జరిగిందని, గ్రూప్ 2 లో 1 వేయి 100 మంది, అన్ని ప్రభుత్వ శాఖలలో దాదాపు 70 వేల ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సంవత్సరం రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు పంట మార్పిడి విధానాన్ని అవలంబించి కాలానుగుణంగా దిగుబడి వచ్చే పంట సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. రాష్ట్రంలో నడుస్తున్నది ప్రజా ప్రభుత్వమని, ప్రతి రంగానికి ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో గల రైతు వేదిక నుండి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి హాజరయ్యారు.



## వన్యప్రాణి వేట కేసు.. ఐదుగురికి రిమాండ్



**జననినాదం,తిర్యాణి 30:** మండలంలోని బీంపూర్ గ్రామంలో వన్యప్రాణి వేటాడిన కేసులో ఐదుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎఫ్ఆర్వో రమాదేవి తెలిపారు. నిందితుల ఇళ్లలో డాగ్ స్క్వాడ్ సహాయంతో నిర్వహించిన తనిఖీల్లో వన్యప్రాణుల ఎముకలు, వేటకు వినియోగించే ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం నిందితులను అదుపులోకి తీసుకుని విచారించి, జిల్లా న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు తెలిపారు. వన్యప్రాణుల వేట, అక్రమ రవాణాపై అటవీశాఖ ప్రత్యేక నిఘా కొనసాగిస్తోందని, ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.

## కనక జంగు-బాగుబాయి దంపతులకు ఘన వీడ్కోలు



**జననినాదం,జైనూర్,సిర్పూర్(యు), జూలై 30:** మండలంలోని పట్నపూర్ ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో కమటిగా సేవలందించి పదవీ విరమణ పొందిన కనక జంగు--బాగుబాయి దంపతులకు మంగళవారం ఘనంగా వీడ్కోలు పలికారు. గ్రామస్థులు, ఉపాధ్యాయులు డోలు వాయిద్యాలతో వారిని ఘనంగా స్వాగతించారు. అనంతరం పాఠశాలలో చదువుల తల్లి సరస్వతి చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పదవీ విరమణ పొందిన దంపతులను శాలువాలతో సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మర్సకొల అరుణ, పోచంలొద్ది ప్రధానోపాధ్యాయులు భీంరావు, గ్రామ పటేల్ గంగాధర్, గరుడే దత్త, ఉపాధ్యాయులు, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# రమాదేవి సేవలు గిరిజన సమాజానికి ఆదర్శం

**టీఎస్‌టీడబ్ల్యూటీయూ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ రవీందర్**



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి జూలై 30:** గిరిజన సంక్షేమ శాఖలో డిప్యూటీ డైరెక్టర్‌గా సేవలందించి జాయింట్ డైరెక్టర్‌గా పదవీ విరమణ పొందిన ఆర్. రమాదేవి సేవలు గిరిజన సమాజానికి చిరస్మరణీయమని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల సంఘం (టీఎస్‌టీడబ్ల్యూటీయూ) జిల్లా అధ్యక్షుడు రాథోడ్ రవీందర్ అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని సంక్షేమ భవన్‌లో వీడ్కోలు, సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యాభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో రమాదేవి విశేష కృషి చేశారని రవీందర్ కొనియాడారు. ముఖ్యంగా కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పనిచేసిన సమయంలో ఆదివాసీ ప్రజలతో ఆత్మీయ అనుబంధం ఏర్పరుచుకుని గిరిజనుల అభివృద్ధికి అంకితభావంతో పనిచేశారని, అధికారిగా క్రమశిక్షణ, నిబద్ధత, మానవతా దృక్పథంతో విధులు నిర్వర్తిస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ముందుగా రమాదేవికి శాలువా, పుష్పగుచ్ఛం అందజేసి, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఆమె చేపట్టిన కార్యక్రమాల ఫొటోలతో రూపొందించిన ప్రత్యేక ఫొటో ఫ్రేమ్‌ను బహూకరించి ఘనంగా సత్కరించారు. పదవీ విరమణ అనంతరం కూడా సమాజ సేవలో కొనసాగాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ సర్వేష్ రెడ్డి, రిటైర్డ్ పీజీ హెడ్‌మాస్టర్ దివిటి సుధాకర్, జీసీసీ జనరల్ మేనేజర్ శ్రీనివాస్, టీఎస్‌టీడబ్ల్యూటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. అశోక్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నైతం కృష్ణారావు, రాష్ట్ర, జిల్లా నాయకులు, ఉపాధ్యాయులు, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి సహకార వ్యవస్థే బలం

**ప్యాక్స్ చైర్మన్ చుంచు శ్రీనివాస్**



రైతుల సంక్షేమం, గ్రామీణాభివృద్ధికి సహకార వ్యవస్థే బలమైన వేదికగా నిలుస్తుందని ప్యాక్స్ చైర్మన్ చుంచు శ్రీనివాస్ అన్నారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ప్యాక్స్ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు పంట రుణాలు, ఎరువులు, విత్తనాలు తదితర సేవలను అందించడంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (ప్యాక్స్) కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. రైతుల అభివృద్ధే లక్ష్యంగా సహకార వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రైతులు సహకార సంఘాల సేవలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘాల ప్రతినిధులు, రైతులు, అధికారులు పాల్గొన్నారు.

## ఎస్సై ను సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు



**జననినాదం,సిర్పూర్(యు), జూలై 30:** సిర్పూర్(యు) మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై కొమురయ్యను బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. విధి నిర్వహణలో విజయవంతంగా రాణించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆత్రం భగవంతరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోడసం ధర్మారావు, మాజీ సర్పంచ్ ఆర్క నాగోరావు, సర్పంచ్ భూపత్, నాయకులు మాడవీ బొజ్జి రావు, గేడం యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధిజూలై 30:** జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న నైపుణ్య అభివృద్ధి కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే చర్యలలో భాగంగా చెన్నూర్ మండల కేంద్రంలో చేపట్టిన నైపుణ్యాభివృద్ధి కేంద్రం నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల కేంద్రంలో చేపట్టిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులను సందర్శించారు. ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు మరింత వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ఆసుపత్రి ఏర్పాటుకు చర్యలు తీసుకుందని, ఈ క్రమంలో చెన్నూర్ మండల కేంద్రంలో చేపట్టిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని, గుత్తేదారు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ తో కలిసి మునిసిపల్ పరిధిలో అమృత్ 2.0 పథకంలో భాగంగా చేపట్టిన నీటి ట్యాంక్ నిర్మాణం, పైప్ లైన్ల పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి తరగతి గదులు, వంటశాల, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ఇతర అన్ని సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనంలో పౌష్టిక ఆహారం అందించడం జరుగుతుందని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి ఫిజిక్స్ సబ్జెక్టులో విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 3, 4, 11 వార్డులలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ నిర్వహణను మండల తహసిల్దార్ మల్లికార్జున్ తో కలిసి పరిశీలించారు. జూలై 24వ తేదీ వరకు ఇంటింటి సర్వే నిర్వహించి ప్రతి అర్హులైన ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసి, పూరించిన తర్వాత సేకరించాలని, ఫారాల పంపిణీ ప్రక్రియను జూలై 1వ తేదీ నాటికి పూర్తి చేసి ప్రతి రోజూ పురోగతి నివేదికలను సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో భాగంగా నాబార్డ్ క్లస్టర్ ఏర్పాటు

**లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి**




**జననినాదం,మంచిర్యాల ప్రతినిధిజూలై 30:** గ్రామీణ, వ్యవసాయ అభివృద్ధి, రైతు సంక్షేమంలో భాగంగా మంచిర్యాల కేంద్రంలో నాబార్డు క్లస్టర్ ఏర్పాటు చేయడం జరిగిందని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి అన్నారు. మంగళవారం మంచిర్యాల పట్టణంలో నాబార్డ్ జనరల్ మేనేజర్ గణపతి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ చేతన్, డి.ఎ.ఓ. సురేఖ, డి.బి.ఎ.హెచ్.ఓ. యాకుబ్ రెడ్డి, ఎ.డి.సి.సి. సి.ఈ.ఓ. రవి, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ ఉపేందర్, డి.ఐ.సి.జి.ఎం. శ్రీనివాస్ లతో కలిసి నా బార్డ్ క్లస్టర్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మాట్లాడుతూ గతంలో ఆదిలాబాద్ నుండి క్లసర్ నడపడంతో దూరాభారం అయ్యేదని, ఇపుడు మంచిర్యాలలో ప్రారంభించడం ద్వారా నాబార్డ్ సేవలు మరింత చేరువ అవుతాయని తెలిపారు. గ్రామీణాభివృద్ధికి, రైతుల సంక్షేమానికి, వ్యవసాయ అభివృద్ధికి మార్గదర్శక సంస్థగా పని చేస్తుందని, గ్రామీణ మౌలిక వసతులు, వాటర్‌షెడ్ అభివృద్ధి, మహిళా సాధికారత, స్వయం సహాయక సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు, జీవనోపాధి కార్యక్రమాల ద్వారా లక్షలాది గ్రామీణ కుటుంబాల జీవితాల్లో మార్పు తీసుకు వస్తుందని తెలిపారు. గ్రామీణాభివృద్ధే దేశాభివృద్ధికి పునాది అనే లక్ష్యంతో నాబార్డు కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.వి.కె. అధికారి సాద్వి రెడ్డి, మత్స్యశాఖ అధికారి భవ్యశ్రీ, వాసన్ ఏకలవ్య ధన్ ఫౌండేషన్ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే బాధ్యత మనందరిది.

కమాన్ పూర్ జూన్ 30. ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించుకునే బాధ్యత మనందరిపై ఉందని రామగిరి మండలం నాగేపల్లి సర్పంచ్ కొండవీటివ్వా సుధాకర్ యాదవ్ అన్నారు. సర్పంచ్ తమ పిల్లలను నాగేపల్లి లోని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం చేర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చేర్పించినప్పుడే ప్రజలకు నమ్మకం ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ప్రభుత్వపరంగా ఉచిత పుస్తకాలు యూనిఫారాలు అందడం జరుగుతుందని అన్నారు. మన పిల్లల భవిష్యత్తును మనమే తీర్చిదిద్దుకునే అవకాశం ఉందని ప్రతి తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారికి నాణ్యమైన విద్య అందేలా చూడాలని పేర్కొన్నారు.

## ప్రజాబాట కార్యక్రమంలో విద్యుత్ భద్రతపై విస్తృత అవగాహన




హుజురాబాద్ టౌన్, జూన్ 30: హుజూరాబాద్ డివిజన్ పరిధిలోని హుజూరాబాద్ టౌన్ సెక్షన్‌లో మంగళవారం నిర్వహించిన 'ప్రజాబాట' కార్యక్రమంలో విద్యుత్ భద్రతపై వినియోగదారులు, వ్యవసాయదారులకు విస్తృత అవగాహన కల్పించామని కరీంనగర్ డీఈ (టెక్నికల్ అండ్ సేఫ్టీ) శ్రీ ఉపేందర్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యుత్ సిబ్బందికి విధి నిర్వహణలో ప్రతి ఉద్యోగి 'వన్ మినిట్ సేఫ్టీ' సూత్రాన్ని తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రతి పని ప్రారంభించే ముందు ప్రమాదాలను అంచనా వేసి, అవసరమైన భద్రతా చర్యలు తీసుకోవడం ద్వారా ప్రమాదాలను పూర్తిగా నివారించవచ్చని వివరించారు. వ్యవసాయ విద్యుత్ వినియోగదారులు ఎట్టి పరిస్థితుల్లోనూ స్వయంగా ఫ్యూజ్‌లు మార్చేందుకు ప్రయత్నించవద్దని, ఏవైనా లోపాలు తలెత్తినప్పుడు వెంటనే 1912 టోల్ ఫ్రీ నంబర్కు సమాచారం అందించాలని సూచించారు. వ్యవసాయ మోటార్లకు అదనపు లోడ్లు ఉపయోగిస్తున్న రైతులు 5 హెచ్‌పీ నుంచి 7.5 హెచ్‌పీ వరకు అదనపు లోడ్లను నిబంధనల ప్రకారం క్రమబద్ధీకరించుకోవాలని అవగాహన కల్పించారు. అదేవిధంగా, విద్యుత్ సరఫరా నాణ్యతను మెరుగుపరచడం, ప్రమాదాల నివారణ లక్ష్యంగా పొడవైన విద్యుత్ లైన్లపై మధ్య స్తంభాల ఏర్పాటు, దెబ్బతిన్న షార్ట్ పోల్స్ మార్పిడి, వదులుగా ఉన్న వైర్ల (లూజ్ స్పాన్లు) సరిదిద్దడం, తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ స్తంభాల ప్లింత్‌లను ఎత్తు పెంచడం, వ్యవసాయ మోటార్లకు కెపాసిటర్లు ఏర్పాటు చేయడం వంటి అంశాలపై అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ప్రజల భాగస్వామ్యంతో విద్యుత్ భద్రతను మరింత బలోపేతం చేసి, అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే టీజీఎన్‌పీడీసీఎల్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ ఏఈ (ఆపరేషన్), ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ సిబ్బంది, విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు

## పేదల బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవు..

**అక్రమ రవాణాపై ఉక్కుపాదం.. సమాచారం ఉంటే డయల్ 112 కి పిలుపునిచ్చిన "రేణిగుంట అర్బన్ సీఐ జయచంద్ర"**



**రేణిగుంట,30:** ప్రభుత్వం పేద ప్రజలకు పంపిణీ చేసే రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తూ, నిల్వ చేస్తున్న ఒక పెద్ద ముఠాను రేణిగుంట పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. రేణిగుంట డీఎస్పీ వై. శ్రీనివాసరావు పర్యవేక్షణలో జరిగిన ఈ దాడిలో, ముఖ్యంగా రేణిగుంట పోలీస్ స్టేషన్ సీఐ ఎస్. జయచంద్ర ఆదేశాల మేరకు పోలీసులు ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. నియోజకవర్గంలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు తావులేకుండా చేయాలనే సంకల్పంతో సీఐ జయచంద్ర నిరంతరం నిఘా ఉంచారు. ఆయన పక్కా ప్రణాళిక మరియు ఆదేశాల ప్రకారం ఎస్సై వై. శ్రీనివాసులు మరియు పోలీస్ సిబ్బంది ఉదయం సుమారు 11 గంటలకు చెంగారెడ్డిపల్లి క్రాస్ వద్ద ముమ్మర వాహన తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో శ్రీకాళహస్తి వైపు నుండి చెంగారెడ్డిపల్లి వైపు వస్తున్న ఏపీ 39 టీయూ 8938 నంబర్ గల వాహనాన్ని ఆపేందుకు పోలీసులు ప్రయత్నించగా, డ్రైవర్ బండిని ఆపకుండా చెంగారెడ్డిపల్లి గ్రామం చివరనున్న డెల్మాన్ ఫంక్షన్ హాల్ వద్ద నిలిపి, అందులో ఉన్న ముగ్గురు వ్యక్తులు పారిపోవడానికి ప్రయత్నించారు. అయితే పోలీస్ సిబ్బంది వారిని వెంటాడి పట్టుకొని, పంచాయతీదారుల సమక్షంలో నిలదీశారు. విచారణలో పట్టుబడిన వారి పేర్లు సి. రాజా (20 సంవత్సరాలు), గురువేంద్ర (24 సంవత్సరాలు), మరియు చల్ల గోపాల్ వైశ్యరి (26 సంవత్సరాలు) అని తెలిసింది. వీరంతా తిరుపతి జిల్లా తొట్టంబేడు మండలం చిలకవారి కండ్రిగ గ్రామానికి చెందినవారు. శ్రీకాళహస్తికి చెందిన మణి అనే ప్రధాన సూత్రధారి చెబితేనే తాము ఈ పని చేస్తున్నట్లు నిందితులు ఒప్పుకున్నారు. శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాల్లోని ప్రజల వద్ద నుంచి ప్రభుత్వం ఉచితంగా ఇచ్చిన రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొని, అక్కడ నుంచి చెంగారెడ్డిపల్లికి అక్రమంగా తరలించి ఒక గోదాములో నిల్వ చేశామని, అక్కడ నుంచి తమిళనాడుకు తరలించి ఎక్కువధరకు అమ్ముకోవడానికి ప్లాన్ చేసినట్లు అంగీకరించారు. పోలీసులు తనిఖీ చేయగా వాహనంలో 79 బస్తాలు (3,792 కిలోలు), గోదాములో 147 బస్తాలు (7,328 కిలోలు) దొరికాయి. మొత్తంగా 226 బస్తాలలో ఉన్న 11,120 కిలోల రేషన్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు, దీని విలువ సుమారు రూ. 2,50,000 ఉంటుందని అంచనా వేశారు. రేషన్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేయడం, నిల్వ చేయడం చట్టరీత్యా తీవ్రమైన నేరమని స్పష్టం చేస్తూ ఈ సందర్భంగా సీఐ జయచంద్ర మాట్లాడుతూ, పేద ప్రజల పొట్ట కొట్టి, ప్రభుత్వ సొమ్మును పక్కదారి పట్టించి సొమ్ము చేసుకోవాలని చూస్తే ఎంతటి వారైనా వదిలిపెట్టేది లేదని, వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నిందితులపై కేసు నమోదు చేసి, బియ్యాన్ని మరియు వాహనాన్ని స్వాధీనం చేసుకుని రెవెన్యూ డిపార్ట్‌మెంట్ వారికి అప్పగించామని, తదుపరి దర్యాప్తు వేగవంతం చేశామని ఆయన తెలిపారు. అలాగే ప్రజలకు ఎక్కడైనా రేషన్ బియ్యం అక్రమ రవాణా లేదా నిల్వ గురించిన సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 112 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత రహస్యంగా ఉంచుతామని సీఐ జయచంద్ర పిలుపునిచ్చారు. ఈ విజయవంతమైన దాడిలో సీఐ ఆదేశాల మేరకు ఎస్సై శ్రీనివాసులు మరియు రేణిగుంట పోలీస్ సిబ్బంది చురుగ్గా పాల్గొని ప్రతిభ కనబరిచారు.

## విద్యార్థుల హాజరుశాతం కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలి

**పాఠశాలల ఆకస్మిక తనిఖీలో జిల్లా కలెక్టర్ కె.హరిత ఆదేశం**



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి జూలై 30:** విద్యార్థులు పాఠశాలలకు విద్యార్థుల100 శాతం హాజరయ్యేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. మంగళవారం కాగజ్‌నగర్ పట్టణంలోని పెట్రోల్ బంక్ ఏరియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, రిజిస్టర్లు, వంటశాల, సరుకుల గది, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గైర్హాజరుకు కారణాలు తెలుసుకొని తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థులను క్రమం తప్పకుండా బడికి పంపాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి నాణ్యమైన విద్య, మెనూ ప్రకారం రుచికరమైన మధ్యాహ్న భోజనం అందించాలని అన్నారు. ఇంగ్లీష్, మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టుల్లో పట్టు సాధించేలా తర్ఫీదు ఇవ్వాలని, వర్షాకాలంలో పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. బడి బయట కనిపించిన విద్యార్థిని అడిగి రోజూ పాఠశాలకు వెళ్లాలని చెప్పారు. అనంతరం జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను సందర్శించి వంటశాలను తనిఖీ చేశారు. కాలం చెల్లిన సరుకులు వాడవద్దని, విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఇంకా గురుకులానికి రాని విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కెజిబివి ప్రిన్సిపల్ జయప్రద, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందుతున్న ఎస్‌బీ డీఎస్పీ వెంకటరమణ కు ఘన సన్మానం




**జగిత్యాల జిల్లా ప్రతినిధి,జూన్ 30:** జిల్లా స్పెషల్ బ్రాంచ్ (ఎస్‌బీ) డీఎస్పీ వెంకటరమణ ఉద్యోగ విరమణ సందర్భంగా జగిత్యాల పట్టణంలోని వీకేబీ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ఘనంగా వీడ్కోలు, సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై వెంకటరమణను ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ శాఖలో డిఎస్పీ వెంకటరమణ ఎన్నో సంవత్సరాల పాటు అంకితభావంతో, నిజాయితీతో, క్రమశిక్షణతో సేవలందించారని కొనియాడారు. తన విధి నిర్వహణలో సమర్థత, బాధ్యతాయుతమైన వ్యవహారశైలి, సహోద్యోగులతో సత్సంబంధాలు కలిగి శాఖకు మంచి గుర్తింపు తీసుకువచ్చారని పేర్కొన్నారు. ఉద్యోగ విరమణ అనేది సేవా జీవితానికి ముగింపు మాత్రమేనని, సమాజ సేవకు కాదని ఎస్పీ అన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా ఆరోగ్యంగా, ఆనందంగా కుటుంబ సభ్యులతో కలిసి సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సహచర అధికారులు, పోలీస్ సిబ్బంది శ్రీ వెంకటరమణ తో తమ అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, ఆయన సేవలను ప్రశంసించారు. అనంతరం పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాతో సత్కరించి, జ్ఞాపికను బహూకరించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, రాములు, ఇన్‌స్పెక్టర్లు ఆరిఫ్ అలీ ఖాన్, సుధాకర్, కరుణాకర్, రవి, లక్ష్మీనారాయణ, వేణు, ఎస్. ఐ లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపిడివో పదవి విరమణ కార్యక్రమానికి హాజరయిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**జననినాదం, నెరడిగొండ 30:** మండల ఎంపిడిఓ సుముఖం శేఖర్ పదవి విరమణ పొందుతున్న సందర్భంగా ఈరోజు మండల కేంద్రంలోని సూర్య గార్డెన్లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పదవి విరమణ పొందుతున్న ఎంపిడిఓ శేఖర్ గారికి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. ఎంపిడిఓ గా శేఖర్ గారు మండల అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని, మండల ప్రజలకు సేవలందించిన శేఖర్ గారు ఇప్పుడు కుటుంబానికి సమయం కేటాయించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ నీలిమ రవీందర్, ఉప సర్పంచ్ గులాబ్, మండల కన్వీనర్ శివారెడ్డి, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, మాజీ జడ్పీటీసీ పండరీ, మాజీ పిఏసీఎస్ చైర్మన్ నానక్ సింగ్, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, సర్పంచులు గంగాధర్, మహేందర్ రెడ్డి, మహేందర్, శ్రీకాంత్, చంపేత్, విజయ్,వెంకట్రాం, అమృత్, రాజేందర్, వినేష్, నాయకులు సాబ్లే సంతోష్, రాథోడ్ సురేందర్, సుజీల్ తదితరులు ఉన్నారు.

## 38వ డివిజన్‌లో పలు కాలనీలలో సైన్ బోర్డుల ప్రారంభించిన కార్పొరేటర్ నేలకంటి రాము



**గోదావరిఖని30:** రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ ఆదేశాల మేరకు, 38వ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్, హనుమాన్ నగర్, మల్లికార్జున్ నగర్, సీతానగర్, వినోబా నగర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సైన్ బోర్డులను 38వ డివిజన్ కార్పొరేటర్ నేలకంటి రాము ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నేలకంటి రాము మాట్లాడుతూ, ప్రజలకు ప్రాంతాల గుర్తింపు సులభతరం కావడంతో పాటు ప్రభుత్వ సేవలు, అత్యవసర సేవలు మరింత సమర్థవంతంగా చేరేందుకు ఈ సైన్ బోర్డులు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోట రాజు, పసరగొండ రాంకీ, సాయి, వినయ్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యా రంగం అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**ప్రభుత్వ పాఠశాలలను ఉత్తమంగా తీర్చిదిద్దుతున్న సర్కార్**


**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, పాఠశాల పూర్వ విద్యార్థి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**ఎల్లారెడ్డిపేట 30:** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ లోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన తరగతి గదులు ప్రారంభించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే స్కూల్ అభివృద్ధికి రూ. లక్ష విరాళం ప్రకటించిన ఎమ్మెల్యేక్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేత, ఉద్యోగ విరమణ పొందుతున్న డీఈఓ, ఉపాధ్యాయుడికి సన్మానంరాజన్న సిరిసిల్ల జూన్ 30: విద్యా రంగం అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, పాఠశాల పూర్వ విద్యార్థి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్లోని పీ ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నూతన తరగతి గదులను ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరై ప్రారంభించారు. జాతీయ స్థాయి ఆటల పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే అందించి.. అభినందించారు. అలాగే ఉద్యోగ విరమణ పొందుతున్న డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, ఉపాధ్యాయుడిని సన్మానించి.. వారి సేవలను కొనియాడారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఈ విద్యాలయంలో అదనపు తరగతి గదులు పూర్తి చేయించామని తెలిపారు. ఈ విద్యాలయంలో బోధన, వసతులపై నమ్మకంతో తల్లిదండ్రులు పిల్లలను అడ్మిషన్ చేస్తున్నారని వివరించారు. 400 కంటే ఎక్కువ మంది విద్యార్థులు ఇక్కడ విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. పదో తరగతిలో ఈ పాఠశాల నుంచి చాలా మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపారని వెల్లడించారు. ప్రతి విద్యార్థి తమ నేపథ్యం ఏదైనా తాము ఒక లక్ష్యాన్ని పెట్టుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తే తాము అనుకున్న లక్ష్యం చేరుకుంటారని పేర్కొన్నారు. వివిధ ఉద్యోగాలు, స్వయం ఉపాధి, ఇతర రంగాల్లో స్థిరపడిన తర్వాత విద్యార్థులు సమాజానికి సేవ చేయాలని సూచించారు. విద్యార్థి దశలో మొక్కలు నాటాలని, పరిసరాల పరిశుభ్రత పై వివరించాలని, నీటి వృథాను అరికట్టాలని పేర్కొన్నారు ప్రతి విద్యార్థి ఉన్నత స్థానాలకు ఎదగాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు.

## నేడు రైతుల ప్రత్యేక గ్రీవెన్స్ (పి జి ఆర్ ఎస్ )

**- రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. - జిల్లా కలెక్టర్ నిషాంతి.**



**అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, జూన్: 30:** నేడు అనగా (01.07.2026) పాడేరు కలెక్టరేట్‌లో సమావేశ మందిరం లో నిర్వహించనున్న "రైతుల ప్రత్యేక గ్రీవెన్స్" ప్రజా పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమం లో " జిల్లా లోని రైతులు పాల్గొని వారి సమస్యలు తెలియజేయవచ్చునని పులుపునిచ్చిన జిల్లా కలెక్టర్ నిషాంతి. టి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు .అల్లూరి జిల్లా, జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు.. ప్రాథమిక రంగానికి చెందిన అన్ని శాఖల జిల్లా అధికారులు నేడు అనగా బుధవారం తేది.01-07-2026 ఉదయం 11:00 గంటలకు పాడేరు కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించనున్నరు. "రైతుల ప్రత్యేక గ్రీవెన్స్ (పి జి ఆర్ ఎస్ ) ఈ రైతుల ప్రత్యేక గ్రీవెన్స్ లో రైతుల సమస్యల పరిష్కార నిమిత్తం సమావేశానికి తప్పనిసరిగా ప్రజలు హాజరుకావాలని తెలియజేశారు. ఈ సమావేశానికి అన్ని శాఖల జిల్లా అధికారులు తమ పరిధిలోని డివిజన్, మండల స్థాయి అధికారులతో కలిసి వ్యక్తిగతంగా , తప్పనిసరిగా హాజరుకావాల్సి ఉంటుందని తెలియజేసారు. జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా ఉద్యానవన అధికారి, పశుసంవర్ధక శాఖ, జిల్లా మత్స్య శాఖ అధికారి, జిల్లా పట్టుపరిశ్రమ శాఖ అధికారి, ప్రాజెక్ట్ డైరెక్టర్ డ్వామా,అసిస్టెంట్ డైరెక్టర్ మార్కెటింగ్, లీడ్ బ్యాంకు డిస్ట్రిక్ట్ మేనేజర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఏపిఇపీడీసీల్,అసిస్టెంట్ డైరెక్టర్ కాఫీ బోర్డు, డిప్యూటీ డైరెక్టర్ భూగర్భ జలాలు, ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏపీఎంఐపీ, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఏపీసీఎన్ఎఫ్ అధికారి, అలాగే మిగిలిన అన్ని శాఖల జిల్లా అధికారులు, మండల వ్యవసాయ అధికారులు ఈ సమావేశానికి ఎటువంటి మినహాయింపు లేకుండా వ్యక్తిగతంగా హాజరుకావాలని తెలియజేశారు. విలేజ్ సెక్రటేరియట్ అసిస్టెంట్లు మరియు విలేజ్ హార్టికల్చర్, అగ్రికల్చర్ అసిస్టెంట్లు ఈ సమావేశానికి వర్చువల్ (ఆన్‌లైన్) పద్ధతిలో హాజరుకాలి.

## జమ్మికుంట వాసులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..

**అభివృద్ధి సంక్షేమం ప్రజాపాలన లక్ష్యం.. ప్రణవ్ బాబు..**



**జమ్మికుంట, 30:** ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పాలనలో నిరుపేదలైన లబ్ధిదారులకు సంక్షేమం అభివృద్ధి అందించడమే ప్రభుత్వ లక్ష్యమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. మంగళవారం నాడు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 82 మంది,30 లక్షల విలువ చేసే చెక్కులను లబ్ధిదారులకు నేరుగా అందజేశారు. నిరుపేదలు పరిస్థితి బాగోలేక ఆసుపత్రులపాలైన వారికి కాంగ్రెస్ ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ చెక్కుల రూపంలో అండగా ఉంటుందని, ఇప్పటివరకు హుజురాబాద్ లో సుమారు 10కోట్ల రూపాయల చెక్కులు పంపిణీ చేశామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో పారదర్శకతను పాటిస్తున్నామని త్వరలో రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వబోతున్నామని అన్నారు. సంక్షేమ పథకాల విషయంలో ఏవరైనా డబ్బులు అడిగితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల ప్రజా ప్రజాప్రతినిధులు, మండలాల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

Printed, Published and Ownedby **JADAV ROHIDAS,** and Printed at RATNA GRAPHICS Printing press (Name&Adress) 2-3-703/7,Tirumalanagar colony,amberpet,policeline,Hyderabad,Telangana-500013 Published from H.No 12-27 Village;FatkalMangi,Mandal;Lingapur, Kumrambheem Asifabad, Adilabad,Mancherial,TELANGANA-504293.**Editor: JADAV ROHIDAS.RNI NO:TGTEL/25/A0870, Email: jananinadam@gmail.com**.Phone no:9550100197,9490111460